వాటర్ ప్లాంట్ల తనిఖీ

మెట్‌పల్లి, మార్చి 13: పట్టణంలోని ప్రైవేట్ వాటర్ ప్లాంట్లను శానిటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం తనిఖీ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మోహన్ విలేకరులతో మాట్లాడారు. ఐఎస్ఐ మార్క్ లేకుండా వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ విష్ణు, సిబ్బంది ముజీబ్, నిజామొద్దీన్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా శారద

ధర్మపురి, మార్చి 13: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శిగా ధర్మపురికి చెందిన భీమనాతి శారద నియామకమయ్యారు. ఈ మేరకు బుధవారం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు వీరమోహన్, రాష్ట్ర నాయకులకు శారద కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మల్లాపూర్, మార్చి 13: మండల కేంద్రంతో పాటు చిట్టాపూర్, గుండంపల్లి, ముత్యంపేట, రాఘవపేట, వాల్గొండలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బీజేపీ మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బ్యాగులు అందజేశారు. మల్లాపూర్‌లో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఎంపీ నిధులు రూ. 4 లక్షల మంజూరు పత్రాన్ని సంఘ సభ్యులకు అందజేశారు. నాయకులు ముత్యాల చంద్రశేఖర్, తోట్ల నరేశ్, పందిరి నాగరాజ్, శివ, పుష్పాల మహేశ్, గడ్డం నర్సారెడ్డి, ఎర్ర లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

మల్లాపూర్, మార్చి 13: ముత్యంపేటలో రైతులు పండిస్తున్న నువ్వు పంటలను బుధవారం వ్యవసాయశాఖ ఏడీఏ రమేశ్ పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో సంధ్య, గజానంద్, రైతులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, మార్చి 13: ప్రస్తుత పరిస్థితుల్లో సజ్జపంటలో ముందస్తు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి దీపిక రైతులకు సూచించారు. యామాపూర్ గ్రామంలో రైతులు సాగు చేసిన సజ్జ పంటలను ఆమె పరిశీలించారు. ఏఈవో రవళి, రైతులు ఉన్నారు.

భూసేకరణ త్వరగా చేపట్టాలి

మాట్లాడుతున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- అధికారులతో సమీక్ష

జగిత్యాల, మార్చి 13: జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణానికి భూసేకరణ త్వరగా చేపట్టాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. కేంద్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో జాతీయ రహదారి నంబర్ 63, రాష్ట్ర రహదారి 563 నిర్మాణానికి భూసేకరణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో సేకరించాల్సిన భూములతో పాటు కొత్తగా ప్రతిపాదించిన భూముల సేకరణ కూడా త్వరగా చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో మధుసూదన్, భూ కొలతల సహాయ సంచాలకుడు వెంకట్ రెడ్డి, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని పోర్టల్ ప్రారంభం

కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా ప్రధాన మంత్రి-సూరజ్ జాతీయ పోర్టల్‌ను దేశ వ్యాప్తంగా వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కాగా, సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని ప్రాజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ దివాకర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ శంకర్ హెంబ్రం, ఎల్డీఎం వెంకట్ రెడ్డి, డీఆర్డీవో సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, డీఎస్‌డీవో రాజ్‌కుమార్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా, జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సర్కారు ధ్యేయం

వెల్గటూర్: కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

వెల్గటూర్, మార్చి13: పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన వెల్గటూర్, ఎండపెల్లి మండలాలకు చెందిన 94 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు దిశగా పని చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కూనమల్ల లక్ష్మి, జడ్పీటీసీ సుధారాణి, తహసీల్దార్లు శేఖర్, రవికాంత్ ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, నాయకులు శైలెందర్‌రెడ్డి, మేరుగు మురళి, అనుమాల మంజుల, రాజేశం, సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌రావు తదితరులున్నారు.

ముడుపు చెల్లించుకున్న విప్

పెగడపల్లి, మార్చి 13: మండలంలోని దేవికొండ మైసమ్మ ఆలయంలో బుధవారం విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముడుపు చెల్లించుకున్నారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు రాములు గౌడ్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, తిరుపతి, సత్తిరెడ్డి, వెంకట్రావు, కిషన్, రాజేందర్, మహేందర్ తదితరులున్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

మేడిపల్లి, మార్చి 13: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన మండలంలోని దేశాయిపేటలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... దేశాయిపేటకు చెందిన ఇల్లెందుల శ్రీనివాస్ ఐదు రోజులుగా తన తల్లి అనారోగ్యంతో బాధపడుతుండగా అక్కడే ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శ్రీనివాస్ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని సుమారు రూ.80వేల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.



జగిత్యాల: ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత, బీఆర్ఎస్ నాయకులు



మల్లాపూర్: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

- జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ కవిత పుట్టిన రోజు వేడుకలు
- సేవా కార్యక్రమాలు చేపట్టిన భారత జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు

జగిత్యాల అర్బన్: రక్తదానం చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకుడు వంశీ

జగిత్యాల/రూరల్/జగిత్యాల అర్బన్/సారంగాపూర్/మల్లాపూర్/రాయికల్, మెట్‌పల్లి/రూరల్, మార్చి 13: జిల్లా వ్యాప్తంగా బుధవారం భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలు చేపట్టారు. కాగా, జగిత్యాల పట్టణంలోని అభయాంజనేయ ఆలయంలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి ఆవాసంలో పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు లక్ష్మి, మహేశ్, ప్యాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఎంపీటీసీ దమ్మ సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, నాయకులు వెంకటేశ్వర్ రావు, వాల్మీకి ఆవాసం ఇన్‌చార్జి మల్లేశ్ పాల్గొన్నారు. అలాగే, పట్టణంలో జాగృతి యూత్ జిల్లా నాయకుడు గనవేని మల్లేశ్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. 18 మంది పేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు పోతారపు రమేశ్, తుమ్మ గంగాధర్, గంగుల శ్రీనివాస్, నారపాక రవీందర్, బైరవేని మహేశ్, చంద్రమౌళి, రంజిత్, అంజి, రాంకీ, రాజేందర్, తిరుపతి, పవన్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు. బీర్‌పూర్‌లోని లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, బీఆర్ఎస్ నాయకులు రామకిష్టు గంగాధర్, గాజర్ల రాంచంద్రం గౌడ్, అశోక్, సుశిన్, రాజేశం, మారుతి, ఏసుదాసు, రాంచంద్రం, రవి, చెన్నబ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని భారతమాత కూడలి వద్ద బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు మేకల సతీశ్, రవీందర్, భిక్షపతి, రాజు, నర్సయ్య, లక్ష్మణ్, రాజేందర్, శ్రీనివాస్, లక్ష్మి, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు. రాయికల్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు, గర్భిణులకు కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు , బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్, తిరుపతి, సాయి కిరణ్, వెంకటేశ్, సూర్యం, అమిత్, తేజ, వంశీ, రవితేజ, రాజేశ్, రాంప్రసాద్, నవీన్ పాల్గొన్నారు. జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దావ సురేశ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువజన విభాగం నాయకులు వంశీ బాబు, కత్తురోజు గిరి, ఏనుగుల రాజు, ప్రణయ్, అల్లాల ఆనందరావు, శేఖర్, ఏనుగుల నరేశ్, యూత్ నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పుల్ల జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డాకూరి వెంకటేశ్, బీ రాజేశ్, బొల్లె గంగనర్సయ్య, సాగర్, తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో జాగృతి నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు ఎండీ జావీద్, శ్రీకాంత్, రాజు, మార్గం రాము, రేండ్ల పురుషోత్తం, పెంట ప్రవీణ్, మణికంఠ, కిరణ్, రాజేశ్, ఎండీ ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: విద్యార్థికి పరీక్షా ప్యాడ్ అందజేస్తున్న ఎంపీపీ సాయిరెడ్డి, నాయకులు

'పోషణ పక్వాడ'పై అవగాహన

జగిత్యాల రూరల్/మల్లాపూర్/సారంగాపూర్, మార్చి 13: జగిత్యాల పట్టణంలోని కృష్ణనగర్ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు మల్లాపూర్ మండలం ముత్యంపేట అంగన్‌వాడీ కేంద్రం, సారంగాపూర్ మండలం కోనాపూర్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కవితారాణి, శంకరమ్మ, లత,అంగన్‌వాడీ టీచర్లు అరుణకుమారి, సౌజన్య, జ్యోత్స్న, పవిత్ర, గాయత్రి, ఆశ, పావని, శ్రీలత, లక్ష్మి, కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

సారంగాపూర్, మార్చి 13: పోతారం శివారులోని లక్ష్మీదేవి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం

జగిత్యాల/కొడిమ్యాల/మెట్‌పల్లి/కోరుట్ల/ధర్మపురి/పెగడపల్లి/మేడిపల్లి, మార్చి 13: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై జిల్లా వ్యాప్తంగా ఆయా సంఘాల నాయకులు, సభ్యులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

జగిత్యాల రూరల్, మార్చి13: మోతె గ్రామంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తీసుకునే జాగ్రత్తలు, సేవలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సంగెపు మహేశ్, ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి రాజేంద్రకుమార్ సరోజ్, సిబ్బంది అనిల్ కుమార్, లోకేష్, ఆచారీ, భూపేంద్ర సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశాలు

సారంగాపూర్, మార్చి 13: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల సర్వసభ్య సమావేశాలు గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవోలు వెంకటేశం, లచ్చాలు బుధవారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోల జమున, బీర్‌పూర్ మండలంలోని రైతువేదిక ఆవరణలో ఎంపీపీ మసర్తి రమేశ్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

గొల్లపెల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ

పోలీస్ స్టేషన్‌లో రికార్డును పరిశీలిస్తున్న ఎస్పీ

గొల్లపెల్లి, మార్చి 13: గొల్లపెల్లి పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రెస్ట్ రూమ్, లాకప్ రూమ్‌ను పరిశీలించారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మపురి సీఐ రామ్‌నర్సింహారెడ్డి, ఎస్ఐ సతీశ్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

కోరుట్ల రూరల్, మార్చి 13: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు పోడేటి ప్రసాద్‌గౌడ్, దీకొండ రాజనర్సయ్య, పెరుమాండ్ల సత్యనారాయణగౌడ్, రాజేందర్‌గౌడ్, నారాయణగౌడ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్‌తో సేవాభావం పెంపొందుతుంది

మేడిపల్లి, మార్చి 13: ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థుల్లో సేవాభావం పెంపొందుతుందని ఎంపీపీ దొనకంటి ఉమాదేవి పేర్కొన్నారు. మండలంలోని పోరుమల్ల, గుండ్లపల్లి గ్రామాల్లో జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎంపీపీ దొనకంటి ఉమాదేవి-రాజరత్నాకర్‌రావు, మాజీ సర్పంచులు తౌటి తిరుపతిరెడ్డి, ఈర్నాల సంపత్‌కుమార్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ మిట్టపెల్లి భూమారెడ్డిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ కళాశాల అధినేత యాద రామకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేందర్, వెంకటరమేశ్, ఎన్ఎస్ఎస్ పీవోలు రాకేశ్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల, మార్చి 13: జాబితాపూర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ క్యాతం గంగారెడ్డి తెలిపారు. విద్యార్థులు వరలక్ష్మి, కావ్య, శ్రీనీత, వర్షిక, శ్రీలత, మనూష, హరీశ్, సంజయ్ కుమార్, సుమిత్, హరివర్ధన్, హరికృష్ణ, సాయిశివరాంను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ పూర్ణచందర్, పీఈటీలు ప్రశాంత్, వెంకటేశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

కోరుట్ల, మార్చి 13: పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థి నిమ్మల కల్యాణ్ అంతర్జాతీయ విశ్వ విద్యాలయాల క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. కాగా, కల్యాణ్‌ను బుధవారం కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్లు హరిప్రియ, అంజయ్యగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, పీడీ శ్రీనివాస్ అభినందించారు.

కొండగట్టులో పవిత్రోత్సవాలకు అంకురార్పణ

పూజలు చేస్తున్న అర్చకులు

మల్యాల(కొడిమ్యాల), మార్చి 13: మల్యాల మండలం కొండగట్టులో బుధవారం పవిత్రోత్సవాలకు అంకుర్పారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమం చేశారు. పూజల్లో ఆలయ చైర్మన్ మారుతి స్వామి, ఆలయ స్థానాచార్యులు కఫిలేందర్, ప్రధానార్చకులు జితేందర్, రామకృష్ణ, రాఘు, చిరంజీవి స్వామి పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

పెగడపల్లి, మార్చి 13: మండల కేంద్రంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. దీంతో వాహనదారులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

యూత్ జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్‌యాదవ్

ఇబ్రహీంపట్నం, మార్చి 13: అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడిగా రెబ్బటి రాజశేఖర్‌యాదవ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆలబోయిన రమేశ్‌యాదవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ కార్యాలయంలో బుధవారం ఆయన రాజశేఖర్‌యాదవ్‌కు నియామక పత్రం అందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దీనవేని ముకేశ్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, నాగరాజు యాదవ్, నర్సయ్యయాదవ్ పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబ జయంతి

ఇబ్రహీంపట్నం, మార్చి 13: మండల కేంద్రంతో పాటు వేములకుర్తి గ్రామాల్లోని కుమ్మరి సంఘ భవనాల్లో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాంపెల్లి రమేశ్, రాజన్న, తుక్కన్న, మారుపాక రమేశ్, చిన్నగంగారాం, ప్రతాప్, దేవదాస్, అన్నారపు రాజరెడ్డి, ప్రకాశ్, లింగం, కుమ్మరి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆవులను తరలిస్తున్న వ్యాన్ పట్టివేత

ఇబ్రహీంపట్నం, మార్చి 13: బండలింగాపూర్ శివారులోని గండిహనుమాన్ చెక్‌పోస్టు వద్ద పోలీసులు బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. డీసీఎం వ్యాన్‌లో అక్రమంగా 39 ఆవులను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. వ్యాన్ యజమాని షేక్ సల్మాన్‌పై కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆవులను తాటిపెల్లిలోని సురభి గోశాలకు తరలించినట్లు వివరించారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

కథలాపూర్, మార్చి 13: గంభీర్‌పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎంపీపీ జవ్వాజి రేవతి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్, నాయకులు పోతు శేఖర్, జవ్వాజి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 13: హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ జగిత్యాల అడిషనల్ సెషన్స్ కోర్టు జడ్జి సుగాలి నారాయణ బుధవారం తీర్పునిచ్చారు. సీఎంఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లికి చెందిన డొక్క రాజారాం జగిత్యాల పట్టణంలో నివసిస్తూ పాత సామగ్రి సేకరించి విక్రయిస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కాగా, అక్టోబర్ 18, 2022న పట్టణంలోని చిన్నకెనాల్ వద్ద రాజారాం మస్తాన్, తుపాకి రాములుతో కలిసి మద్యం సేవించారు. ఈ క్రమంలో రాజారాం జేబులో నుంచి మస్తాన్ రూ. 500 నోటు తీసుకున్నాడు. ఈ విషయమై రాజారాం, మస్తాన్ మధ్య గొడవ జరుగగా, రాములు సముదాయించారు. మరుసటి రోజు చిన్నకెనాల్ వద్ద చెట్టు కింద రాజారాం నిద్రించగా మస్తాన్ వచ్చి బండరాయితో తలపై బాది హత్య చేశాడు. మృతుడి భార్య గంగమణి ఫిర్యాదు మేరకు అప్పటి జగిత్యాల టౌన్ సీఐ కిశోర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు బుధవారం కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, అడిషనల్ పీపీ మల్లేశం కేసు వాదించారు. నేరం రుజువు కావడంతో మస్తాన్‌కు యావజ్జీవ శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారు.

బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్ట్

కోరుట్ల, మార్చి 13: పట్టణంలో బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక సీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో సీఐ సురేశ్ బాబు వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన విత్తనాల నాగరాజు, గుడ్ల విశాల్ గతేడాది జరిగిన కౌన్సిలర్ భర్త పోగుల లక్ష్మీ రాజం హత్య కేసులో ప్రధాన నిందితులుగా ఉన్నారు. వీరు గత నవంబర్‌లో బెయిల్‌పై వచ్చిన తర్వాత మరో ఇద్దరితో కలిసి కోరుట్లకు చెందిన పలువురు ప్రముఖులను టార్గెట్ చేసుకుని బలవంతపు వసూళ్లకు తెరలేపారు. ఈనెల ఒకటిన బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేశ్‌ను రూ. 50 వేలు ఇవ్వాలని లేదంటే చంపుతామని బెదిరించారు. దీంతో వెంకటేశ్ నిందితులకు రూ. 20 వేలు అందజేశాడు. ఇదే తీరులో బీజేపీ మాజీ పట్టణాధ్యక్షుడిని కూడా డబ్బులు ఇవ్వాలని బెదిరించారు. రెండు ఘటనలను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న నాగరాజు, విశాల్‌ను పట్టణ శివారులో పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రెండు తల్వార్లు, పారిపోయేందుకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కోరుట్ల, మేడిపల్లి ఎస్ఐలు కిరణ్‌కుమార్, శ్యాంరాజ్, సిబ్బంది ఎల్లయ్య, విజయ్, సంతోష్‌ను సీఐ అభినందించారు.

చోరీ కేసులో ఇద్దరి రిమాండ్

మారుతీనగర్, మార్చి 13: చోరీ కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ నవీన్ తెలిపారు. పట్టణంలోని సీఐ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెంకట్రావుపేటలో మంగళవారం రాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ చేసిన పట్టణంలోని డీడీనగర్‌కు చెందిన కుంచపు వెంకటేశ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 20 తులాల వెండి, ఒక జత కమ్మలు, ల్యాప్‌టాప్, రూ.24000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే, మహారాష్ట్రకు చెందిన సచిన్ రాందాస్ ముర్కుల్ మెట్‌పల్లి మండలం వేంపేటలో కూలీ పనులు చేస్తూ ద్విచక్ర వాహనాల చోరీకి పాల్ప